ప్రజాజ్యోతి
ఖమ్మం
బుధవారం 21-2-2024 పేజీలు : 6



## మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో
# గాలి దుర్గారావు?

- బీసీలకు కలిసి వచ్చిన రిజర్వేషన్
- మరల మధిర మార్కెట్ చైర్మన్ పదవి బోనకల్ మండలానికి దక్కే అవకాశం..?
- గ్రామస్థాయి నాయకులతో మంచి సంబంధాలు ఉన్న నాయకుడు గాలి దుర్గారావు-
- ఎంపీ ఎన్నికల తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి భర్తి చేయనున్నట్లు సమాచారం

2







- అనుమతులు లేకుండా రోజుకు పదుల సంఖ్యలో ఇసుక తరలింపు
- అధికారులు కన్నెత్తి చూడడం లేదంటున్న స్థానికులు
- అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకుంటామంటున్న తాసిల్దార్




# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు..?

**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:**
ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. రోజురోజుకు ఇసుక అక్రమ రవాణా పెరిగిపోతోంది. క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. అక్రమ తరలింపుపై రెవెన్యూ,పోలీసు అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు.అధికారుల చర్యలు లేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటలా రవాణా చేస్తున్నారు.స్థానికంగా కొందరు నేతల అండదండలు,మరికొందరు అధికారుల ఉదాసీనత ఇసుకాసురులకు వరంగా మారింది. మండల పరిధిలో గల రాయన్నపేట రేవు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వుతూ నదీ గర్భాన్ని సైతం తొలిచేస్తున్నా అధికారుల్లో మాత్రం చలనం లేకుండా పోయింది.స్థానిక పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ నుంచీ ఒకరీని పెట్టినట్లు అధికారులు చెప్తున్న మండల కేంద్రంలో నుంచి అక్రమ ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా ఒక కూపన్ తో నాలుగైదు ట్రిప్పుల ఇసుకను బయట వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారన్న స్థానికుల గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతి లేకపోయినా కొందరు అధికారుల అండదండతో యథేచ్ఛగా పగలు రాత్రీ తేడా లేకుండా నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలుగా ఇసుకను తవ్వుకుపోతున్నా పట్టించుకోవాల్సి వారు మాత్రం చోద్యం చూస్తున్నారు. మండల అధికారుల ఉదాసినతతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ఇదిలా ఉండగా మండల అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా జరుగుతోందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.తహసీల్దార్ కార్యాలయంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న కొందరు వీరికి అండగా ఉంటూ నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లకు తప్పుడు కూపన్ల జారీ చేస్తూ రవాణాకు సహకరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం, ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకపోవటంతో ఇసుక అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరుకాయలు అన్న చందంగా నడుస్తోంది.ఇప్పటికైనా అధికారులు మండలంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటారో లేదో వేచి చూడాల్సిందే?తాహాసిల్దార్ వివరణ:అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు.ఒక కూపున్ కు ఒక టిప్పు ఇసుకకు మాత్రమే అనుమతి ఉందనీ,కూపన్ లో ఉన్న సమయంలోనే తోలకాలు జరపాలని అన్నారు.ఇదే విషయం పోలీసు అధికారులకతో కూడ చర్చించినట్లు తెలిపారు.

# మారనున్న మధిర నియోజకవర్గ స్వరూపం




5

- మధిర అభివృద్ధే నా కళ అన్న భట్టి విక్రమార్క - నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న వైనం
- ఇప్పటికే మధిర నియోజకవర్గంలో గ్రామాల లింక్ రోడ్లకు 334 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన భట్టి
- మధిర సబ్ కోర్ట్ నిర్మాణానికి 24 కోట్లు రూపాయలు మంజూరు చేసిన భట్టి విక్రమార్క
- అవకాశం ఉన్న మేరకు అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- మధిర ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధిపై భట్టి విక్రమార్క దృష్టి
- మధిర ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హర్షం వ్యక్తం చేస్తున్న మధిర నియోజకవర్గ ప్రజలు



# మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో గాలి దుర్గారావు?

**- బీసీలకు కలిసి వచ్చిన రిజర్వేషన్ - మరల మధిర మార్కెట్ చైర్మన్ పదవి బోనకల్ మండలానికి దక్కే అవకాశం..?**

**- గ్రామస్థాయి నాయకులతో మంచి సంబంధాలు ఉన్న నాయకుడు గాలి దుర్గారావు-**

**- ఎంపీ ఎన్నికల తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి భర్తి చేయనున్నట్లు సమాచారం**



**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాలి దుర్గారావు రేస్ లో ఉన్నట్లు సమాచారం.? రాష్ట్రంలో మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రకటించడంతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించిన మధిర మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేసి మధిర మార్కెట్ కమిటీ బిసి సామాజిక వర్గానికి కేటాయించింది. అయితే మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో బోనకల్ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న గాలి దుర్గారావు కి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కనుందనీ విశ్వసనీయ సమాచారం..?నియోజకవర్గంలో 3 మండలాలకు గాను బోనకల్, ఎర్రుపాలెం, మధిర మండలాల పరిధిలో మధిర మార్కెట్ కమిటీ ఉంది. అదేవిధంగా నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అతిపెద్ద నామినేటెడ్ పదవి. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం బోనకల్ మండలానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బంధం శ్రీనివాసరావుకు కేటాయించింది. అనివార్య కారణాలవల్ల ఆరు నెలల్లోని ఆ పదవి నీ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. మరల బోనకల్ మండలానీకి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించాలని నాయకులు కోరుతున్నారు. అయితే ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో బోనకల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న గాలి దుర్గారావు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం..? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటినుండి మధిర మార్కెట్ కమిటీ బోనకల్ మండలానికి ఇంతవరకు కేటాయించలేదు. కావున మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బోనకల్ మండలానికి కేటాయించాలని కోరుతున్నారు. బిఆర్ఎస్ పాలనలో మార్కెట్ కి రెండు పాలకవర్గాలు పూర్తయి, మూడవ పాలకవర్గం కొనసాగుతూ రద్దు అయినది.గతంలో తీసిన రిజర్వేషన్ల ప్రకారం నాల్గోసారి కూడా బీసీ సామాజిక వర్గానికి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వు చేయబడింది. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీల రిజర్వేషన్లు ఎత్తివేయకుండా యధావిధిగా చేసినందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగానే మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ సామాజిక వర్గానికి కేటాయించారు. దీని ప్రకారం ప్రస్తుతం బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న గాలి దుర్గారావు కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించబోతుందని సమాచారం.? గాలి దుర్గారావు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా మండలంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీ క్యాడర్ను కాపాడారు. బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టినా, వారికి మనోధైర్యాన్ని కల్పించి అండగా నిలిచారు. గాలి దుర్గారావు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, అధికారం ఉన్నా, లేకపోయినా పార్టీ కోసమే పని చేసి మల్లు భట్టి విక్రమార్క వెంట నడిచారు. భట్టి విక్రమార్క నాలుగు సార్లు గెలుపులో గాలి దుర్గారావు చురుకైన పాత్ర పోషించారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో గ్రామస్థాయి నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉన్న నాయకుడు గాలి దుర్గారావు అని చెప్పుకోవచ్చు. వ్యవసాయ కుటుంబానికి చెందిన గాలి దుర్గారావు కుటుంబం ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి గాలి దుర్గారావు ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎంపిక చేస్తారని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోరుగా వినిపిస్తుంది. పార్లమెంటు ఎన్నికల తర్వాత మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవని భర్తీ చేయనున్నట్లు సమాచారం..? అయితే ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కనుందో వేచి చూడవలసి ఉన్నది.

# అమరుల త్యాగాలు మరువలేనివి

**పోటు ప్రసాద్ గుప్తా, గోవింద్ పన్సారేలకు ఘన నివాళి**



**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి:** అమరుల త్యాగాలు అజరామరమని సమాజ చైతన్యం బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. మతోన్మాదం, ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్న తరుణంలో అమరుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. సిపిఐ అగ్రనేత ఇంద్రజిత్ గుప్తా 23వ వర్ధంతి ప్రముఖ కమ్యూనిస్టు, సామాజిక విప్లవకారుడు గోవింద్ పన్సారే తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారి చిత్ర పటాలకు పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఇంద్రజిత్ గుప్తా గొప్ప పార్లమెంటరీయన్ ఖ్యాతి గడించారని తుది శ్వాస వరకు కార్మిక వర్గ హక్కులు, సంక్షేమం కోసం కృషి చేసిన గుప్తా కేంద్ర మంత్రిగా పని చేశారన్నారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించటమే కాదు వాటికి పరిష్కార మార్గం చూపేవాడన్నారు. భారతదేశ కార్మిక వర్గ హృదిలో నిలిచిన మహోన్నతుడని ప్రసాద్ కొనియాడారు.సమాకాలీన రాజకీయాలలో మతోన్మాదానికి అడ్డుగా నిలిచి ప్రాణ త్యాగం చేసిన మహనీయుల్లో గోవింద్ పన్సారే ఒకరని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శింగు నర్సింహారావు తెలిపారు. 21 పుస్తకాలు రచించిన పన్సారే ఛత్రపతి శివాజీ గురించి వ్రాసిన శివాజీ కోన్ హెూతా పుస్తకం అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ మహరాష్ట్ర కార్యదర్శిగా, న్యాయవాదిగా, ఉపాధ్యాయునిగా పనిచేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పన్సారే అన్నారు. సమాజ చైతన్యానికి కృషి చేస్తున్నారన్న కక్షతో పన్సారేను మతోన్మాదులు కాల్చి చంపారని భౌతికంగా పన్సారే మన మధ్యలేకపోయినా ఆయన ఆశయం సదా నిలిచిపోతుందని నర్సింహారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, నానబాల రామకృష్ణ, నూనె శశిధర్, శ్రీనాథరెడ్డి, రవీందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజెయు నేత రాంనారాయణను పరామర్శించిన తుమ్మల



**ఖమ్మం,ఫిబ్రవరి20 ప్రజాజ్యోతి**

ఇటివల బైపాస్ సర్జరి చేయించుకోని కొలుకున్న టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనానారాయణను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు.ఖమ్మం నగరంలో బురహాన్ పురంలోని రాంనారాయణ నివాసగ్రహన్నికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు,జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాధి రవీంద్ర శేషు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,సామినేని మురారీ,జిల్లా నాయకులు నలజాల వెంకట్రావ్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర కమిటి అధ్యక్ష,కార్యదర్శులు మైసాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, ,ప్రెస్ క్లబ్ కార్యదర్శి కురాకుల గోపి,కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు మహేందర్ ,వై మాధవరావు, జనార్ధనచారి,మేడి రమేశ్,యోగి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,శెట్టి రంగారావు ,గోరంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గెజిట్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఏలూరు శ్రీనివాసరావు



ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి. ఈ రోజున తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘంరాష్ట్ర కమిటీకి జరిగిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్యామ్ ట్రెజరర్ గా ఉపేందర్ రెడ్డి మరియు మొత్తము ఏడుగురు నీ ఎన్నికోడము జరిగింది.నూతనముగా ఎన్నికైన రాష్ట్ర కమిటీకి టీజీవో ఖమ్మం జిల్లా తరఫున జిల్లా అధ్యక్షులు శ్రీ కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరికిషన్ నయం పాషా సతీష్ సుధారాణి మంజుల విజయలక్ష్మి శారద ప్రసన్న కుమార్ అశోక్ రెడ్డి గణేష్ నవీన్ బాబు బట్టు వెంకన్న గోపి వెంకయ్య సుబ్రమణ్యం వీరస్వామి కనపర్తి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు జింక వెంకన్న. మోదుగు వెంకటేశ్వర్లు పుష్పరాజ్ రామకృష్ణ శాస్త్రి శ్రీనివాసరావు .వెంకటేశ్వర్లు సైదులు ప్రసాద్ డి.డి.సత్యనారాయణ ఆర్.వీరస్వామి నాగేశ్వరావు. హరీష్ సంజీరెడ్డి వెంకటరమణ సుమారుగా 200 మంది గెజిటెడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులతో గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది .

## సీతారామ ప్రాజెక్టుపై ఎంఎల్ఏ సమీక్ష

**అనుబంధ కాలువను వ్యతిరేకించిన రైతులు**



**ఏన్కూర్ ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** ఏనుకూరులోని రైతు వేదికలో మంగళవారం సాయంత్రం సీతారామ ప్రాజెక్టు అనుబంధ కాలువ నిర్మాణంపై ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఈ అనుబంధ కాలువ సర్వే పై అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. వినోభానగర్, హిమామ్ నగర్, రేపల్లెవాడా భగవాన్ నాయక్ తండా ఏన్కూర్ గ్రామాలకు చెందిన రైతులు ఈ కాలువను వ్యతిరేకించారు ఈ కాలువ నిర్మాణంపై తమకు ఉపయోగం లేదని వ్యవసాయ బోర్లతో పాటు భూములను సైతం కోల్పోతున్నామని రైతులు తెలిపారు రైతులకు జీవనాధారం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు తమకు ఉపయోగం లేని ఈ అనుబంధ కాలువ నిర్మాణం చేపట్టవద్దని ఎంఎల్ఏ ఎదుట వాపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు దీనిపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రణాళిక తయారు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు



**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి:** వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో నగరం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలుగు విభాగం వారి సహకారంతో బోటనీ లెక్చరర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సంఘం అధ్యక్షురాలు పి.ఆర్.దేవి మరియు తెలుగు విభాగం ప్రొఫెసర్ %ణతీ% జూపూడి మార్జియాన హాజరైనారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఎనలేని సేవ చేశారని అటువంటి గొప్ప మహిళా మూర్తి జీవిత చరిత్రను వ్యాసాలుగా రాయడానికి విద్యార్థులు ముందుకు రావాలని ఇలాంటి సామాజిక ఉద్యమకారుల జీవిత చరిత్ర రాయడానికి వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు . కళాశాల అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు అనంతలక్ష్మి , మణి , సహాయ కార్యదర్శి ఇ.నాగలక్ష్మి , రమ్య , కళాశాల లెక్చరర్స్ కె ఇందిరా (ఎకనామిక్స్ ) , %ణతీ. చీ% పద్మావతి (ఇంగ్లీష్ ) , %ణతీ%. కె పద్మారాణి (హిందీ ) , సి ఎహె శ్రీనివాస్ (తెలుగు) , పి.శ్రీనివాస్ (తెలుగు) మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# అడ్డదారిలో అధికారంలోకి ..!

**- సబ్ స్టాఫ్ టూ సీఈఓగా - అంతా అక్రమమేనంటున్న మాజీ సీఈఓ**








కల్లూరు ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):తప్పు చేసిన వారు దానిని కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పు చేస్తారనేది జగమెరిగిన సత్యం పరిస్థితులను బట్టి చేస్తూనే ఉంటాడు చివరకు తాను దొరికిపోయేంతవరకు అప్పటివరకు తనకు మించిన వాడు లేదని తాను చెప్పినదే శాసనం అని ధీమాలో ఉంటాడు ధీమా కాస్త దిగజారితే చేసిన తప్పులు బయటపడే కొద్ది అసలు బాగోతం బయటకు వస్తుంది. ప్రస్తుతం కల్లూరు సొసైటీ లో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. అదే కార్యాలయంలో సీఈవోగా పనిచేసి ఉద్యోగ పదవి విరమణ పొందిన యం.వి.ఆర్.బి చారి చెప్పిన మాటల్లోని వెలుగు చూసిన అక్రమాలు, రాజకీయ ఒత్తుడులతో పెట్టిన ఇబ్బందులు, అధికారంలోకి రావడానికి ఆడిన ఆటలు చెప్పడం జరిగింది.మాజీ సీఈఓ యం.వి.ఆర్.బి చారి 31 జనవరి 2021న పదవి వివరణ పొందే సమయానికి బి.శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గానే ఉన్నాడు. అప్పటికి ఇంచార్జ్ బాధ్యతలు ఎవరికి అప్పగించలేదు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియమావళి ప్రకారం రిటైర్డ్ అయిన ఉద్యోగి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడానికి 7 నుంచి15 రోజులు గడువు ఉంటుంది. 31 జనవరి 2021న రిటైర్మెంట్ కావడం మరుసటి రోజు ఆదివారం కావడంతో 2 జనవరి 2021 సోమవారం నాడు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని వెళ్లేటప్పటికీ సబ్ స్టాఫ్ గా ఉన్న శ్రీనివాసరావు సీఈఓ సీట్లో కూర్చొని ఉండడంతో కంగుతిన్నాను.నా ఆధీనంలో ఉన్న బీరువా తాళాలు పగలగొట్టారు.ఏం జరిగిందని సొసైటీ డైరెక్టర్లను,సిబ్బందిని ఆరాతీయగా పదవి విరమణ పొందినప్పటికీ సొసైటీ సభ్యులు అభ్యర్థన పై సీఈఓ గా కొంతకాలం కొనసాగాలని కోరారు.మరల సీఈఓ గా కొనసాగితే తనకు అధికారం ఎక్కడ దక్కదోనని ఉద్దేశంతో సబ్ స్టాఫ్ బి శ్రీనివాసరావు నా ఆధీనంలో ఉన్న బీరువాతాళం పగలగొట్టి సంఘం మినిట్స్ పుస్తకాన్ని తీసుకొని తానే సంఘ సీఈవోగా తీర్మానం పుస్తకం నందు రాసుకొని పాలకవర్గ సభ్యులతో అర్ధరాత్రి సమయంలో సొసైటీ డైరెక్టర్ల ఇళ్లకు వెళ్లి సంతకాలు పెట్టించుకున్నాడని తెలిసింది.

**ఓటర్ల మార్పులో కీలకపాత్ర**

యల్ యస్ సి యస్ సంఘము ఎన్నికలు జరగడానికి ఆరు నెలలు ముందు నుండే ఓటర్ల లిస్టు మార్చాలని నాపై బలవంతపు ప్రయత్నాలు జరిగాయి.ఓటర్ల లిస్టు మార్చటం ఇష్టం లేక పదవి విరమణకు దగ్గరలో ఉన్నాను నేను చేయనని చెప్పాను.పైగా నాకు కంప్యూటర్ పరిజ్ఞానం అంతగా లేకపోవడంతో సబ్ స్టాఫ్ బి శ్రీనివాసరావుకు ఆ బాధ్యతలు అప్పగించారు. వారికి కావలసిన విధంగా మార్పులు చేర్పులు చేసుకొని సీఈఓ గా నా సంతకం కోసం సుమారు తెల్లవారుజామున 3 గంటల సమయంలో మా ఇంటికి వచ్చారు.సంతకం చేసే నాటికి ఓటర్ లిస్టు సక్రమంగానే ఉంది.ఓటర్ లిస్టు ఖమ్మం డి సి ఓ ఆఫీస్ లో ఇవ్వడానికి నాతో పాటు మాజీ సొసైటీ చైర్మన్, సబ్ స్టాఫ్ శ్రీనివాసరావు వెళ్లడం జరిగింది.ఓటర్ లిస్ట్ పరిశీలన అధికారిగా ఆడిటర్ వరుణ్ ఉన్నారు.అధికారులకు ఓటర్ల లిస్టు ఇచ్చే సమయంలో నన్ను ఆఫీసులోకి రానివ్వక పోవడంతో అనుమానంతో తర్వాత డిసిఓ ఆఫీస్ లోకి వెళ్లి ఓటర్ లిస్టు పరిశీలించాను. మా సంతకాలు ఉన్న చివరి పేజీ యధాతథంగా ఉంచి వార్డులలో కులాలను మార్చారు.ఎందుకు మార్చారని సబ్ స్టాఫ్ శ్రీనివాసరావు ను ఆడిటర్ వరుణ్ ను అడిగితే సరైన సమాధానం చెప్పలేదు.పైగా కొంతమంది వ్యక్తులతో భయభ్రాంతులకు గురి చేశారు. ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు చేస్తే సొసైటీ సీఈఓ గా బాధ్యతలు అప్పగిస్తామని అందుకు ఆడిటర్ వరుణ్ సహకారం కూడా ఉందని సొసైటీ సిబ్బంది,డైరెక్టర్ల ద్వారా తెలుసుకున్నాను. అనుకున్నట్లే ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వకుండానే సరాసరి సీఈఓ సీట్ లో కూర్చోవడంతో నా అనుమానం నిజమైంది.

**పదవి విరమణ బెనిఫిట్స్ ఇవ్వలేదు**

31 జనవరి 2021తో సొసైటీ సీఈవోగా నా పదవి బాధ్యతలు ముగిశాయి. మూడు సంవత్సరాలు దాటిన పదవి విరమణ తో సొసైటీ నుండి రావలసిన బెనిఫిట్స్ సుమారు నాలుగు లక్షల రూపాయలు వస్తాయి. సీఈఓ గా పదవిలో ఉన్నప్పుడు నిర్వహించిన ధాన్యం కొనుగోలు వ్యాపారంలో 2019, 2020, 2021 సంఘమునకు వచ్చిన కమిషన్ లో సొసైటీ సిబ్బందికి రావలసిన కమిషన్ సుమారు 6 లక్షల రూపాయలు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ధాన్యం కొనుగోలు కమిషన్ మొత్తం 10 లక్షల రూపాయల వరకు రావాల్సి ఉన్నది. గతంలో 2020- 21 ఆడిట్ నివేదిక ప్రకారం సొసైటీకి నేను కట్టవలసిన నగదు మినహాయించుకొని నాకు రావలసిన మిగతా డబ్బులు నా కుటుంబ పోషణకు అవసరమైనది కావున ఇప్పించగలరని సీఈవో బి శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

**నిజం నిగ్గు తేలాల్సిన ఆడిట్ నివేదికలు**

సొసైటీలో పనిచేసే సిబ్బంది హోదా, విధులలో చేరిన వివరాలు, వారు తీసుకునే జీతభత్యాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి జూన్ 30, సెప్టెంబర్ 30, డిసెంబర్ 31, మార్చి 31 తేదీలలో అంతర్గత ఆడిట్ నిర్వహించడం జరుగుతుంది. కల్లూరు సొసైటీలో సీఈఓ నియామకంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సీఈఓ సబ్ స్టాప్ గా ఉన్న వ్యక్తి స్టాప్ అసిస్టెంట్ గా ఎప్పుడు తీర్మానాలు చేశారు. డి సి ఓ కార్యాలయం నుండి వచ్చిన ఉత్తర్వులు వుంటే సీఈఓ నియామకం జరిగిన ఆడిట్ నివేదికలే నిగ్గు తేలుస్తాయి. ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆరోపణలపై జరిగిన తీరుపై ఆడిట్ నివేదికలపై ఉన్నత అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశం



**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అద్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో BJP పార్టీని ఓడించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు మహిళలు అందరు కష్టించి పనిచేయాలని పిలుపునిచ్చారు, అదేవిదంగా BJP, BRS అక్రమ పొత్తులను విధి విధానాలను,వైఫల్యాలను ఎండగట్టాలన్నారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అదక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అదిత మరియి జిల్లా లోని అన్ని మండలాల మండల కమిటి సభ్యులు, జిల్లా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# తూ.. తూ.. మంత్రంగా కాలుష్య తనిఖీ





**సత్తుపల్లి ఫిబ్రవరి 20:( ప్రజాజ్యోతి) :** సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్, సైలో బంకర్ ప్రభావిత ప్రాంతమైన కిష్టారం,అంబేద్కర్ నగర్ కాలనీలో తెలంగాణ పొల్యూషన్‌కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో కాలుష్య తీవ్రతను కనుక్కోవడానికి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా గ్రామం లోని పలు ఇళ్లపై కాలుష్య తీవ్రతను పసిగట్టే యంత్రాలను అమర్చారు.

**కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీవాసుల ఆరోపణ**

పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు జే.వి.ఆర్.ఓ.సి ని సందర్శించనున్నారు అని ముందుగానే తెలుసుకొని 24 గంటల ముందే ట్రైన్,లారీ లోడింగ్ ఆపివేసి కిష్టారం, సత్తుపల్లి మధ్య ఎంతో ప్రమాదకరంగా ఉన్న రహదారిపై ఎప్పుడు లేని విధంగా నీళ్లతో శుభ్రపరిచి అసలు కాలుష్యమే లేనట్లు సింగరేణి అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డువారిని మభ్యపెడుతున్నారని, దీని ద్వారా కాలుష్యంలో మగ్గుతున్న మాకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తూ..తూ.. మంత్రంగా తనిఖీలు నిర్వహించి తప్పుడు నివేదిక అందిస్తే మాకు భావితరాల భవిష్యత్తు ఉండదని కోట్ల రూపాయలు పోసిన ఒక మనిషి ప్రాణాన్ని సింగరేణి యాజమాన్యం వెనక్కి తీసుకురాలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జెన్ ప్యాక్ట్ కంపెనీకి 12 మంది యస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :** ప్రముఖ బహుళజాతి కంపెనీ జెన్ప్యాటు 12 మంది యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వీరికి సంవత్సరానికి 3.5 లక్షల రూపాయలు వేతనంగా లభిస్తుందని ఆయన వెల్లడించారు. సదరు కంపెనీకి సంబందించిన మొదటి దశ పరీక్ష ఈ నెల 9వ తేదీన యస్.బి.ఐ.టి. కళాశాలలో జరుగగా వరంగల్లులో జరిగిన తుది పరీక్షలో విజయం సాధించిన వారు కంపెనీ ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోను ఈ తరహా ఉద్యోగాలు పొందేలా విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం తమ విద్యార్థులు రికార్డు స్థాయి ప్లేస్మెంట్స్ సాధించేందుకు అవసరమైన శిక్షణలు యాజమాన్యం అందిస్తుందని తెలిపారు. దీనిలో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో సుమారు 135 ప్లేస్మెంట్స్ సాధించి నట్లు పేర్కొన్నారు. దీనికి కృషి చేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్కుమార్ మాట్లాడుతూ జెన్ ప్యాక్ట్ కంపెనీ ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాల కోసం సి.యస్.సి., ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ., సివిల్, మెకానికల్ మరియు యమ్.బి.ఎ బ్రాంచ్ విద్యార్థులకు నిర్వహించిన ఈ డ్రైవ్ లో మొత్తం 232 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో మొదటి రెండు రౌండ్లు ఆన్లైన్ మరియు హెచ్.ఆర్. ఎగ్జామింగ్ లో జరుగగా ఇందులో 88 మంది అర్హత సాధించారని తెలిపారు. వీరు వరంగల్లులో ఉన్న కంపెనిలో తుది పరీక్ష వ్రాసి ఉద్యోగానికి అర్హత సాధించారని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల నివారణకై అమర్చిన విద్యుత్ వైర్ తగిలి వ్యక్తి మృతి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :**



కోతుల నివారణకై అమర్చిన విద్యుత్ బైండింగ్ వైరు తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన గద్దల గోపయ్య 70 సంవత్సరాలు అనే వ్యక్తి కోతులు వచ్చి అతని ఇంటి ఆవరణలో గల రేకులను మొక్కలను నాశనం చేస్తున్నాయని విద్యుత్ వైర్ కు బైండింగ్ వైర్ సహాయం తో రేకుల మీద నుంచి అతని ఆవరణం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ వైర్ కు సప్లై ఇచ్చినాడని మంగళవారం అతని ఇంటికి చాలా కోతులు రావడంతో వాటిని వెళ్ళగొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు ఫెన్సింగ్ కు ఆను కొని ఉన్న రేకుని తాకడం వల్ల అతనికి విద్యుత్ ప్రవహించి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## సేవాలాల్ జయంతి ఉత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

**జడ్పీటిసి జగన్ నాయక్**

**కారేపల్లి ,ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి:**



సేవాలాల్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని జడ్పీ టిసి జగన్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళ వారం ఆయన మాట్లా డుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల వేడుకలు సందర్భంగా కారేపల్లి లో జరిగే భోగ్ బండారు కార్యక్రమంలో మండల ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ సేవాలాల్ వేడుకలకు హాజరై విజయవంతం చేయగలరని సింగరేణి మండలం జెడ్పీటీసీ వాంకొడోతు జగన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు %ం౧% గౌసుద్దీన్. ధారావత్ వికాస్ నాయక్. బానోతు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు భట్టికి కృతజ్ఞతలు

**మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**ఎరుపాలెం, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :** సంవత్సరాల తరబడి మధిర కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు కోసం ఎదురు చూస్తున్న న్యాయవాదులు కోర్టు సిబ్బంది, ఉప ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోర్టు నిర్మాణానికి 24 కోట్ల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమని ఎర్రుపాలెం మండలానికి చెందిన మదిర కోర్టు న్యాయవాది గంధం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు లోపే మధిర భార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మాట తప్పని మడమ తిప్పని నాయకుడిగా మరోసారి ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. మదిర కోర్టు భవనాల సముదాయానికి 24 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం బట్టి విక్రమార్క చేసిన కృషిని అభినందించారు.

## గురుకుల సమస్యలపై ఎంఎల్ఎకు వినతి పత్రం

**ఏన్కూర్ ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :**



ఏన్కూర్‌లోని బాలుర గురుకుల విద్యాలయంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం వైరా ఎం ఎల్ ఏ మాలోత్ రాందాస్ నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో టాయిలెట్లు, డార్మెటరీ, ప్రహరీ గోడ, తదితర సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ప్రిన్సిపాల్ కోరారు స్పందించిన ఎంఎల్ఏ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.దీంతో ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సిఆర్పి లచ్చిరాం, కృష్ణ ప్రసాద్, వాసిరెడ్డి నాగేశ్వరరావు,వేల్పుల నరసింహారావు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో 5లక్షల సీసీ రోడ్ మంజూరు

**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తన ఎంపీ నిధులను పెద్ద ఎత్తున ఖర్చు చేసినట్లు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికీ మంజూరు 5లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ గ్రామ శాఖ తెలిపారు.మారుమూల గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మండల కార్య వర్గ సభ్యులు ఉసికల సురేష్ పలు మార్లు నామాను కలిసి తమ గ్రామానికి చెందిన ఆర్పిఎం చర్చ్ నుంచి సీసీ రోడ్లు కావాలని వినతి పత్రం అందజేశారు.వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని,ఈ నిధులను కేటాయించినట్లు సురేష్ చెప్పారు.అతి త్వరలోనే ఈ పనులన్నింటికి శంకుస్థాపనలు చేసి,పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు.గ్రామానికీ ఎంపీ నామ నాగేశ్వరరావు సీసీ రోడ్లు మంజూరు చేయడం పట్ల గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు యనమద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండ్, ఎస్సీ సెల్ నాయకులు దేగల బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సరీలను పరిశీలించిన ఏపీడి

**ఏన్కూర్, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :**



నర్సరీలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఏపీడి వెంకటరాజు కోరారు. మంగళవారం మండల పరిధిలోని నూకలంపాడు గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. మండలంలో ఉన్న నర్సరీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. మొక్కల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీలు సమర్ధ వంతంగా నిర్వహిస్తే తగిన ఫలితాలు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ రమేష్, ఎపిఓ సిహెచ్ సూరయ్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మారనున్న మధిర నియోజకవర్గ స్వరూపం

**- మధిర అభివృద్ధే నా కళ అన్న భట్టి విక్రమార్క - నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న వైనం**

**- ఇప్పటికే మధిర నియోజకవర్గంలో గ్రామాల లింక్ రోడ్లకు 334 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన భట్టి**

**- హర్షం వ్యక్తం చేస్తున్న మధిర నియోజకవర్గ ప్రజలు**

**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** నాడు మాట ఇచ్చారు నేడు అమలు చేస్తున్నారు గత ఎన్నికల్లో మధిర నియోజకవర్గ ప్రజలకు మీరు నాకు వేసే ఓటును దుర్వినియోగం చేయనని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని నాడు ఓ సంకల్పంతో మధిర ప్రజలకు మాట ఇచ్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్క గడిచిన రెండు నెలల్లోనే మధిర నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 350 కోట్లకు పైన నిధులు మంజూరు చేయటం గమనార్హం. ఇప్పటికే మధిర నియోజకవర్గంలో గ్రామాల లింకు రోడ్ల నిర్మాణానికి 334 కోట్లు మంజూరు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అదే క్రమంలో సోమవారం మధిర సబ్ కోర్ట్ నిర్మాణానికి 24 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. రాష్ట్రంలోనే మధిర ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఈ



ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని సంకల్పబలంతో డిప్యూటీ సీఎం ముందుకు వెళు న్నారని చెప్పాలి. అదేవిధంగా మధిర మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారుచేసి నిధుల మంజూరు కోసం ప్రభుత్వం దృష్టిలో పెట్టారు. రాగల రోజుల్లోనే మధిర మున్సిపాలిటీ తోపాటు రూరల్ గ్రామాల్లో ప్రజల సమస్యలు పై దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేదిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. శరవేగంగా మధిర రూప రేఖలు మారనున్నాయి అనే సంకేతాలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారు. వర్తక వ్యాపార పరంగా విద్యాపరంగా ఆరోగ్యపరంగా అన్ని రకాలుగా అభివృద్ధి సాధించే దిశలో నిధులు మంజూరు చేయిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మధిర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హర్షద్వానాలు తెలియజేస్తున్నారు. జయహో భట్టి విక్రమార్క అంటూ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సంత్ సేవాలాల్ భవన నిర్మాణం ఎన్నారైకి అప్పగింత

**నిధులు మంజూరుకి మంత్రి పొంగిలేటి హామీ**

**కూసుమంచి పిబ్రవరి20 ప్రజాజ్యోతి** కూసుమంచి మండల కేంద్రం లోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఎదురుగా స్థలంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి శ్రీకారం జరిగింది. సుమారు 10 గుంటల విస్తీర్ణములో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించనున్నటువంటి పనుల బాధ్యతను మండలంలోని గోరీలపాడు తండాకు చెందిన ఎన్నారై ( అమెరికా) బానోత్ కోట్య నాయక్ కు అప్పగించారు. ఈ భవనంలో సభలు ఇతర శుభకార్యాలు జరుపుకునేందుకు విశాలమైన మీటింగ్ హాలు ఉంటుంది. శ్రీ సంతు సేవాలాల్ 285 వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో భవన నిర్మాణానికి ఎన్నారై కోట్యనాయక్ తో పాటు మండల గిరిజన పెద్దలు నాయకులు నిర్ణయించారు ఈ నిర్ణయం మండల గిరిజన ప్రజల్లో హర్షద్వానాలు వినిపించాయి. ఎన్నారై కోట్య నాయక్ శ్రీ సంతు సేవాలాల్ గిరిజన మహారాజు కమిటీల ఏర్పాటు పనులను అప్పగిస్తూ మండల గిరిజన ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసినారు. ఈ సందర్భంగా కోట్య నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం పూర్తి



అయ్యేంతవరకు గిరిజన ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై ఉంచిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవేరుస్తానని వచ్చే సంవత్సరం వరకు నిర్మాణం పూర్తవుతుందని అందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదేవిధంగా ఆలయం వద్ద పేద గిరిజన జంటలకు జరిగే సామూహిక వివాహాలు జరుపుకోవచ్చని, తన వంతుగా ఆర్థిక సహాయం అందజేస్తానని కోట్యా నాయక్ ప్రతిజ్ఞ చేశారు.

**నిధుల హామీకి మంత్రి పొంగిలేటి హామీ**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని, హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలిపిన గొప్ప మహనీయుడని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జ్ఞాపకార్థం నిర్మించి తలపెట్టిన భవన నిర్మాణం రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతి కోసం ఎనలేనిదని ఆయన ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయుడు అని అన్నారు. మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రానున్న సంవత్సర కాలంలో భవన నిర్మాణం పూర్తి జరుగుతుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# జక్కంపూడిని పరామర్శించిన ఉద్యమ నాయకులు వెంకటేశ్వరరావు

**తల్లాడ, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎంతో సుదీర్ఘ అనుభవం ఉన్న జక్కంపూడి కృష్ణమూర్తి మరలా నిండు ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు బొడ్డు రామ్ లక్ష్మణ్, అనుమోలు కృష్ణ, పోలేపల్లి నాగేశ్వరరావు, మొక్క బసవయ్య, రావుల గోపి గౌడ్, సమ్మెట రామకృష్ణ, మొక్క సత్యనారాయణ ఉన్నారు.



## ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి రూ 50వెలు పర్సా విరాళం

**కారేపల్లి, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి:**



సింగరేణి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం తండాలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభిరామారావు ఆయన స్వగృహం ఇల్లందులో మంగళవారం 50 వేల రూపాయల చెక్కును గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ నరేష్ మాట్లాడుతూ శ్రీ కోట మైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభిరామారావు ఎందరో నిరుపేదలకు భూదానాలు చేసిన మహనీయుడని, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే దాన కర్ణుడని కొనియాడారు. తమ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి 50 వేల రూపాయల విరాళం అందించినందుకు ఈ సందర్భంగా పర్సా కు గ్రామస్తులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అనంతరం తండా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సుజానమ్మకు నివాళులర్పించిన కాపా సుధాకర్

**తల్లాడ, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామానికి చెందిన వారాల సుజానమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్న రామారావు, తూము నరసింహారావు, తూము అనంతయ్య, నున్న వెంకటేశ్వరరావు, కట్టుకూరి ప్రకాష్ రావు, బుచ్చిబాబు, అజయ్, మస్తాన్ ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

**ఎస్సై ఎస్.కె నాగుల్ మీరా**

**చింతకాని.. ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)** మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు జరుగుతున్నాయని సమాచారంతో, మున్నేరుని పరిశీలించారు, ఇసుక వెళ్లే దారిని పరిశీలించి, లోనకి వాహనాలు వెళ్ళకుండా **JCB** సహాయంతో గండి కొట్టించారు, ప్రభుత్వా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లు తెలిస్తే వారిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మున్నేటి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు, తిరుమలపురం X-రోడ్డు వద్ద పట్టుకొని, పోలీస్ స్టేషన్కు తరలించారు, ప్రభుత్వ అనుమతుల తోనే ఎవరైనా ఇసుకకు వెళ్లాలి అని అన్నారు. పట్టుకున్న ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని కలిగి వుండాలి

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ శిక్షణకు వెళ్తున్న 158 స్టైఫండరీ పోలీసు కానిస్టేబుళ్లు**

**ఖమ్మం, పిబ్రవరి 20, ప్రజా జ్యోతి :** పోలీస్ శాఖలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన వారిలో తొమ్మిది నెలల శిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రాలకు వెళ్ళుతున్న 158 మంది సివిల్, ఏఆర్ స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పోలీస్ ఐడెంటిఫికేషన్ కార్డు, కిట్ అ?ర్టికల్స్ ను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించే రీతిలో ఇచ్చే తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ కాలాన్ని చక్కని ఆవకాశంగా భావించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణ ప్రారంభంలో కుటుంబ సభ్యులతో గడిపిన క్షణాలు గుర్తు చేసుకొని భావోద్వేగాలకు గురికాకుండా మానసిక బలం కలిగి వుండాలని సూచించారు. ఏదైనా సమస్య వుంటే తోటి వారితో పంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంత కలిగి వుంటుందని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చిన సమర్ధవంతంగా ఎదుర్కోనేలా తొమ్మిది నెలలలో శిక్షణ పొందలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఎంపికైన అభ్యర్ధులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో ఖమ్మం



పోలీస్ కమిషనరేట్ నుండి శిక్షణకు వెళ్తున్న158 మందిలో 54 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 55 మంది ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. అలాగే 33 మంది మహిళ సివిల్ కానిస్టేబుళ్ళు,16 మంది మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. వీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు, పిటిసి వరంగల్, సిటిసీ సైబరాబాద్, 8వ బెటాలియన్ల్లో తొమ్మిది నెలల శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, ఏ ఓ అక్తరూనీసాబేగం, అర్ ఐ వి లు కామరాజు , శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐ అంజలి, సిఐ స్వామి, సిఐ వెంకన్న, సెక్షన్ సూపరిండెంట్ జానకి రామ్ పాల్గొన్నారు.

# టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- సబ్జెక్టు ఫోరం లు ప్రత్యేక శ్రద్ధను కనపర్చాలి**

**- రెండు నెలల్లో సైన్స్ మ్యూజియం ప్రారంభం - డీఈవో ఈ సోమశేఖర్ శర్మ**



**ఖమ్మం , ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు సబ్జెక్టు ఫోరం టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సోమశేఖర్ శర్మ కోరారు మంగళవారం ఖమ్మం సైన్స్ మ్యూజియం ప్రాంగణంలో ఎఫ్ ఎస్ టి , టి బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే సంవత్సరం అన్ని సబ్జెక్టుల ఆధ్వర్యంలో ఒకే టాలెంట్ టెస్ట్ ను నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఉత్తమ ఫలితాలకై సభ్యులు సమయాన్ని త్యాగం చేయాలని కోరారు. పబ్లిక్ పరీక్షలు సమయం వరకు ఎవరు సెలవు పెట్టకుండా దీక్షగా భావించి మంచి ఫలితాన్ని సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం రెండు నెలల్లో ప్రారంభించబడుతుందని అందుకు నిధులు సమకూర్చబడ్డాయి అన్నారు సైన్స్ ఫోరమ్ లు మ్యూజియం అభివృద్ధికి సహకరించాలన్నారు సైన్స్ మ్యూజియం ద్వారా సైన్స్ పండుగ జరగబోతుందన్నారు టాలెంట్ టెస్టో ప్రతిభకు పెద్ద పీఠ వేయబడుతుందని, పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయిలో 53 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ బహుమతి ని నేలకొండపల్లి సోషల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థిని జి గిరిశిత, ద్వితీయ బహుమతిని జల్లెపల్లి హైస్కూల్ విద్యార్థి మనీష్ కుమార్ తృతీయ బహుమతి వేంసూర్ బాల మణికంఠ నేలకొండపల్లి శివానంద్ కైవసం చేసుకున్నారు విజేతలకు డిఈఓ సోమశేఖర్ శర్మ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి టీబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా అతిథులు ఏఎంఓ కె. రవికుమార్ డిసిఇబి సెక్రెటరీ నారాయణరావు టీబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి జిల్లా సైన్స్ ఆఫీసర్ జగదీశ్వర్ టీబిఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాలు ఐలయ్య , ఎఫ్ పిఎస్ టి జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ ఆదిత్య ఇనుముల వెంకటేశ్వర్లు ,డాన్ బాస్కో, రంజిత్, చంద్రశేఖర్, ఊటుకూరు శ్రీనివాస్, రంగనాథ్ పాల్గొన్నారు

## సత్య సంకల్ప సేవా సంస్థ పోస్టర్ లను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం , ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :** రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సత్య సంకల్ప సేవా సంస్థ పోస్టర్ లు ఆవిష్కరించడం జరిగింది . శీనన్న చేతుల మీదుగా మా సేవా సంస్థ పోస్టర్ ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉందని సత్య సంకల్ప సేవా సంస్థ నేషనల్ ఫౌండర్, చైర్మన్ రెంటపల్లి మాధవి లత, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తకొండ ఉమాదేవి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ , నేషనల్ జనరల్ సెక్రెటరీ కుప్పిరాల స్వప్న , నేషనల్ జాయింట్ సెక్రెటరీ కోల ముత్యాల అరుణ, ట్రెజర్ కొంగర నర్మదా, నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ కుపిరాల విజయ్ కుమార్, నేషనల్ కోఆర్డినేటర్ పుచ్చకాయల ప్రమీల, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఉమాదేవి , భూక్య మౌనిక హర్షం వ్యక్తం చేశారు. పేద , నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి, ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించడానికి మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం మరియు పలు సేవా కార్యక్రమాలు కోసం ఈ సంస్థ ఎంతో దోహదపడుతుందన్నారు.



## నితిన్ గడ్కారీ తో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ

**- జాతీయ రహదారుల అభివృద్ధి పై చర్చ**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి**

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో భేటీ అయిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిశారు.ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి, రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపు సహా పలు కీలక అంశాలపై చర్చ జరిగింది.తెలంగాణ లోని 15 రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. హైదరాబాద్ శ్రీశైలం ఫోర్ లైన్ ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాదు కల్వకుర్తి రహదారి నీ నాలుగు వరుసల గా అభివృద్ధి చేయడం, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అభివృద్ధి, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని ఆరువరుసల విస్తరించడం పై గడ్కరీ తో మాట్లాడినారు.సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధుల నుండి తెలంగాణ కు నిధుల కేటాయింపు పెంచాలనీ కోరారు.నల్గొండలో ట్రాన్స్పోర్ట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని,నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని నితిన్ గడ్కరీ కి కోమటిరెడ్డి వెంకటరెడ్డిప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



వాంకుడోత్ గోపాల్ నాయక్. కారేపల్లి, ఫిబ్రవరి20, ప్రజా జ్యోతి: సంతు సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ వేడుకల కమిటీ అధ్యక్షులు వాంక్ డోత్ గోపాల్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోనేడు బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయి. ఈ ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హాజరవుతారు, వీరితోపాటు పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంజారా సంఘ నాయకులు, హాజరవుతారు. ఈ కార్యక్రమాన్ని బంజారా లు తోపాటు మండలంలోని ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉదయం 10 గంటలకు కారేపల్లి లో శోభాయాత్ర, 11 గంటలకు బోగ్ బండార్ కార్యక్రమం, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సేవాలాల్ జయంతికి హాజరు కానున్న ఎమ్మెల్యే

**కారేపల్లి, ఫిబ్రవరి20, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం జరిగే సంత్ సేవాలాల్ జయంతికి వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హాజరవుతారని తహసిల్దార్ యస్. సంపత్ కుమార్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వై ఎస్ ఎన్ గార్డెన్స్ లో ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే చే కార్యక్రమం ప్రారంభించబడుతుందని, మండలంలోని ప్రజాప్రతిని ధులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన రాపర్తి, బోయిన



**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి**
రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఎంపీ రవిచంద్ర ముఖ్య అనుచరులు, ఖమ్మం నగరానికి చెందిన యువ నాయకులు రాపర్తి రాజా, బోయిన కార్తీక్, గుమ్మడెల్లి హరీష్,మొగిలిశెట్టి నరేష్, నానబాల హరీష్ తదితరులు మంగళవారం ఉదయం ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చి,శాలువాలతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులను చితకబాదిన తెలుగు ఉపాధ్యాయుడు

**ఉపాధ్యాయుని పై చర్య తీసుకోవాలని విద్యార్థుల ఆందోళన**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :**



మండల పరిధిలోని మహ్మదాపురం పంచాయతీ శివారు సుబ్లేడ్ క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి ప్రక్కన ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థుల ను తెలుగు సబ్జెక్టులో మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులను తెలుగు ఉపాధ్యాయుడు లక్ష్మణ్ అనే ఉపాధ్యాయుడు మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులను బెత్తంతో వీపు భాగమున చితక బాధటంతో విద్యార్థుల చర్మం కమిలి పోయి ఉండటంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు హాస్టల్లో మేం బ్రతకలేం చనిపోతాం అంటూ చరవాణి ద్వారా తెలియజేయడంతో తల్లిదండ్రులు తమ పిల్లల దగ్గరకు వచ్చి పిల్లలను చూచి ఉపాధ్యాయులను నిలదీశారు దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాస్టల్లో ఆందోళన చేస్తున్నడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి తమ సిబ్బందితో హుటా హుటిన బయలుదేరి వెళ్లి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో హాస్టల్ ప్రిన్సిపాల్ పుల్లారావుతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.

## పి వెంకటాయపాలెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌గా రావూరి

**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి**



రఘునాథపాలెం మండలం,వి.వెంకటాయ పాలెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా రావూరి శైదాబాబు,వైస్ చైర్మన్ గా రావెళ్ళ శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సదర్భంగా చైర్మన్ రావూరి సైదా బాబు రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిని మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించా లని,ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిం చాలని,రైతులలో మమేకం అవ్వాలని సూచించారు.పాల్గొన్నాఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా నారాయణరావు,మిక్కిలినేని నరేందర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్ల వీరేందర్,నల్లమల ఆనంద్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తుపాకుల పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి :** ఖమ్మం 18 వ డివిజన్ లో కాంగ్రెస్ యువ నాయకులు, ముస్తఫానగర్ రియల్ ఎస్టేట్ యూనియన్ అధ్యక్షులు తుపాకుల శ్రీను పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంచి పెట్టినారు తుపాకుల శ్రీను మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సంఘం దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని అన్యాయం జరిగిన వ్యక్తి వెంటనే సంఘం ఉంటుందని వారు అన్నారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరియు కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమములో డివిజన్ పెద్దలు మందడపు మనోహర్ , కురపాటి ఉదయ్ , చిలుకూరి ఉపేందర్, సుంకరనేని శరత్ కుమార్, చల్లా కృష్ణారెడ్డి, బానోతు శ్రీనివాసు, కూరపాటి మురళి, ఎర్రగోర్ల సురేష్, బయనా లక్ష్మణ్,



చల్లా ప్రతిభా రెడ్డి, గంగుల కృష్ణ, డివిజన్ కార్యకర్తలు, మిత్రులు మరియు రియల్ఎస్టేట్ యూనియన్ పెద్దలు అందరు పాల్గొన్నారు

## నాబార్డ్ వారి సౌజ్యంతో డిసిసిబి ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాన్యత అవగాహన





**ఖమ్మం ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి**
నాబార్డు వారి సౌజన్యంతో డిసిసిబి ఖమ్మం వారి ఆధ్వర్యంలో హార్దిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమము ఖమ్మం లోని మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయటము జరిగినది.ఈ కార్యక్రమము నందు పొదుపు యొక్క అవశ్యకత, పి ఎం జె జె బి వై, పీఎం ఎస్బి వై, ఇన్సూరెన్స్ స్కీమ్ ల యొక్క ప్రాధాన్యత, బ్యాంకింగ్ టెక్నాలజీ పైన అవగాహన, బ్యాంక్ నుండి మంజూరు చేయబడుతున్న విద్యా ఋణములను ఉపయోగించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ నుండి మేనేజర్ సత్యకీర్తి, ఉపేంద్రయ్య , ఎఫ్ ఎల్ సి రామకృష్ణ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఈ డి సి కోఆర్డినేటర్ కె ఇందిరా, పద్మావతి, అధ్యాపకులు మర్జియాన, శ్రీను, రామారావు, శ్రీనివాస్, రాజి రెడ్డి పాల్గొన్నారు.

# పలుమార్లు వేడుకున్న మా సమస్య కనపడదా..!

**- కుటుంబాన్నికి వదిలి మేము డ్యూటీలు చేస్తున్న...కనికరం లేదా...! - బాణాపురం కార్యదర్శిపై అర్మీ జవాన్ అసహనం**

**ముదిగొండ, ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి)**
తన కుటుంబం ప్రాణాలు పోయేదాకా కార్యదర్శి పట్టించుకోరాని ఆర్మీ జవాన్ చట్టు కిషోర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై అసహనం వ్యక్తం చేశారు. మండల పరిదిలోని బాణాపురం గ్రామానికి చెందిన కిషోర్ ఉద్యోగరీత్యా డెహ్రాడూన్ లో నివాసం ఉంటున్నాడు. ఇతనకు పాప (9) బాబు (6), తల్లి బాణాపురం గ్రామంలో నివాసం ఉంటున్నారు. బాణాపురంలోని అతని ఇళ్లు ఊరు చివర ఉండడంతో రాత్రి వేళలో నిత్యం పాములు , తేళ్లు, ప్రమాదకరమైన పురుగులు నిత్యం సంచరిస్తూ ఉంటాయని, రాత్రి వేళలో కుటుంబ స్యభులు బయటకు రావాలి అంటే ప్రాణాలతో చెలగాటం చేసినట్టే ఎందుకంటే ఇక్కడ వీధిలైటుపోయి సుమారు నాలుగు నెలలు అవుతున్న పట్టించుకునే నాధుడే లేడు, ప్రమాదకరంగా పాములు తిరుగుతున్నాయి.



వీధిలైటు వేయమని గ్రామ కార్యదర్శికి మూడు నెలలుగా చిన్న పిల్లలు ఉన్నారు అని వేడుకుంటున్న పట్టించుకోకపోవడం చాలా బాదన కలిగిస్తుంది అన్నారు. నేను దేశం కోసం సేవలందించుకుంటూ కుటుంబానికి దూరంగా ఉంటున్న పిల్లలకు ఫోన్ చేస్తే డాడీ పాములు వస్తున్నయని అంటుంటే ఏ తండ్రికైనా ఎలా ఉంటుందని ఒక్కసారి ఆలోచన చేయమని అధికారులను కోరారు, పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి కారణం పంచాయితీ కార్యదర్శి అన్నారు, విధుల్లో అలసత్వం వహిస్తున్న బాణాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, పంచాయతీ అధికారులు స్పందించి తమ వీధిలో వీధిలైటు ఏర్పాటు చేయాలని ఆర్మీ జవాన్ అధికారులు కోరారు.

## కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

**వలసకార్మికుల పూరిళ్లు దగ్ధం**

**కరీంనగర్,ఫిబ్రవరి20:** కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. జగిత్యాల రహదారిలోని సుభాష్‌నగర్‌లో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులు పూరిళ్లు వేసుకుని నివాసముంటున్నారు. ఈ ప్రాంతంలో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 5 గ్యాస్ సిలిండర్లు పేలాయి. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. పూరిళ్లలోని కార్మిక కుటుంబాలు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే సుభాష్ నగర్‌లో ఉన్న ఓ ఇంట్లో ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. క్రమంగా పక్కన ఉన్న పూరిళ్లకు వ్యాపించడంతో ఐదు వంట గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడిపడుతున్నాయి. పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు.